TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 98 28- 6 - 2024 శుక్రవారం పేజీలు : 6 వెల.4/-




## ఎమర్జెన్సీ.. రాజ్యాంగంపై దాడి

**పేపర్ లీక్ నిందితులపై కఠిన చర్యలు**

**పార్లమెంట్ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము**

**ప్రభుత్వం ఇచ్చిన స్క్రిప్ట్ చదివారు: విపక్షం**

న్యూఢిల్లీ

ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ.. దేశంలో అతిపెద్ద, చీకటి అధ్యాయం అని, రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు ఏర్పడిన తర్వాత,

మిగతా 2లో

# రామోజీరావుది భయమెరుగని జీవితం..

## పోరాటం ఆయనలో ఓ భాగం : సీఎం చంద్రబాబు



అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లోని కానూరులో ప్రభుత్వం నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ.. ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీరావు ఇద్దరూ ఇద్దరే అని . ఒకే ఒక ఎన్టీఆర్ ఒకే ఒక రామోజీరావు వీరిని అధిగమించటం ఎవ్వరికీ సాధ్యం కాదు అని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌తో పాటు రామోజీరావుకు కూడా భారతరత్న ఇవ్వాలన్నదే అందరి కోరిక అని అన్నారు.

భయమనేది రామోజీరావు జీవితంలో లేదు.. పోరాటం ఆయనలో ఓ భాగం.. రామోజీరావు అక్షర శిఖరం.. సాధారణ కుటుంబంలో పుట్టి అచంచలమైన విశ్వాసంతో ఎదిగారు.. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. చేపట్టిన ఏ రంగమైనా ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేశారు అంటూ ఆ అక్షర యోధుడిని స్మరించుకున్నారు. మార్గదర్శిలో ప్రతీ పెట్టుదారుడు రామోజీరావు వెంటే నిలిచారంటే అదీ ఆయన విశ్వసనీయత

మిగతా 2లో

# జల్ జీవన్ మిషన్ పథకానికి మ్యాచింగ్ గ్రాంట్

## అధికారులకు పవన్ ఆదేశం

, అమరావతి :

జల్‌జీవన్ మిషన్‌లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలు ఇవ్వాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధులను వినియోగించుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన నేడు సమీక్ష నిర్వహించారు.

విజయవాడ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఎం.. తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల డయేరియా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తాగు నీటి సౌకర్యం లేని గ్రామాలపై దృష్టి పెట్టాలని, జల్‌జీవన్ మిషన్ పథకం నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## పచ్చి విధ్వంసకారుడు చంద్రబాబు

**మాజీ మంత్రి అంబటి ఆరోపణ**



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసీపీ కార్యాలయాలను విధ్వంసం చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఆయన వైసీపీ నాయకులు కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

2



విజన్ 2050

## తెలంగాణ సర్కార్ మాస్టర్ ప్లాన్

న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విజన్ 2050 పేరుతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళు ్తన్నట్టు వెల్లడించారు. ురువారం ఢిల్లిలోని ఆయన అధికారిక నివాసం 23, తుగ్లక్ రోడ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, అనంతరం తెలుగు మీడియా ప్రతినిధులతో 3 గంటలకు పైగా సుదీర్ఘంగా ుచ్చటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో తన ఆలోచనలు, ప్రణాళికలను పంచుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఏమాత్రం

మిగతా 2లో

## 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది?

నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

**కేటీఆర్**

మాజీ మంత్రిని కలిసిన గ్రూప్స్, డీఎస్సీ ఉద్యోగార్థులు



2

## ఎమర్జెన్సీ ప్రస్తావన ఎందుకు?

- అది పూర్తిగా రాజకీయం: రాహుల్
- ప్రతిపక్ష నేతగా ప్రకటించాక స్పీకర్ ఓం బిర్లాతో భేటీ



న్యూఢిల్లీ

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గురువారమిక్కడ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. సభాపతిగా ఎన్నికయ్యాక

మిగతా 2లో

## 1.25 కోట్ల విలువైన మద్యం ధ్వంసం



కాకినాడ

కాకినాడ జిల్లాలో వివిధ కేసుల్లో ఎస్ఈబీ, పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన రూ.1.25 కోట్ల విలువైన అక్రమ మద్యం, నాటుసారాను ధ్వంసం చేశారు. ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో మద్యం బాటిళ్లను రోడ్డు రోలర్‌తో తొక్కించేశారు. రెండేళ్ల కాలంలో స్వాధీనం చేసుకున్న 94,737 మద్యం బాటిళ్లు, 12,532.45 లీటర్ల సారాను ?ధ్వంసం చేశామని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ సెబ్ శ్రీలక్ష్మి, పలువురు పోలీసు, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక


# ఎమర్జెన్సీ.. రాజ్యాంగంపై దాడి

మొదటిపేజీ తరువాయి

గురువారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వ విధానాలకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా ఆమె అభివర్ణించారు.

ఈవీఎంలు సహా ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు భగ్నమయ్యాయని ఆమె పేర్కొన్నారు. నీట్, నెట్ పరీక్షల్లో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ఆమె తన ప్రసంగంలో స్పందించారు. పారదర్శక విచారణ జరిపించి, తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేసేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ఆయుష్మాన్‌భారత్ యోజన కింద 70 ఏండ్లు పైబడినవారికి కూడా ఉచిత వైద్య సేవలు అందించనున్నట్టు చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ ఎంపీలు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించి నిరసనకు దిగారు.

రాష్ట్రపతి ప్రసంగమంతా అబద్ధాలే: ఖర్గే
రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ప్రసంగం పూర్తిగా ప్రభుత్వం ఇచ్చిన స్క్రిప్ట్ అని, మొత్తం అబద్ధాలేనని పేర్కొన్నాయి. రాష్ట్రపతితో అబద్ధాలు చదివించడం ద్వారా ప్రశంసలు పొందేందుకు మోదీ వ్యర్థప్రయత్నం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

నీట్ అంశాన్ని లేవనెత్తనున్న ప్రతిపక్షాలు
పార్లమెంటులో శుక్రవారం నీట్‌లో అక్రమాల అంశాన్ని లేవనెత్తాలని ఇండియా కూటమిలోని పార్టీలు నిర్ణయించాయి.

# పచ్చి విధ్వంసకారుడు చంద్రబాబు

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసీపీ కార్యాలయాలను విధ్వంసం చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఆయన వైసీపీ నాయకులు కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజావేదికను జగన్ కూల్చారనే కక్షతో వైసీపీ కార్యాలయాలను కూలుస్తున్నారని మండిపడ్డారు.

వాస్తవానికి చంద్రబాబు తీసుకొచ్చిన జీవోలతోనే వైసీపీ పార్టీ ఆఫీసుల నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. నిర్మాణాలు అక్రమమైతే నోటీసులు ఇవ్వాలని , అలా కాకుండా నేరుగా విధ్వంసాలకు పాల్పడడం అరాచకానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం చేతిలో ఉందని అరాచకాలు చేస్తే ప్రజలు సహించరని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంను పగులకొట్టినట్లుగా ఉన్న వీడియోను నారా లోకేష్ సృష్టించి ట్విట్టర్‌లో పెట్టారని విమర్శించారు. వైసీపీ నేతలపై ఇంకా ఎన్ని కేసులు పెట్టినా భయపడబోమని అన్నారు. పిన్నెల్లి అరెస్టుపై న్యాయపోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వెల్లడించారు.

# ఎమర్జెన్సీ ప్రస్తావన ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

ఆయన చేసిన ప్రసంగంలో 1975లో దేశంలో ఎమర్జెన్సీ వి?ధించడాన్ని ప్రస్తావించడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇది పూర్తిగా రాజకీయ అంశమని.. ప్రస్తావించి ఉండాల్సింది కాదని వ్యాఖ్యానించారు. తనను సభలో ప్రతిపక్ష నేతగా ప్రకటించాక ఇండియా కూటమి నేతలతో కలిసి రాహుల్ స్పీకర్‌తో సమావేశమయ్యారు. దీనిపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడారు. సభాపతిని రాహుల్ మర్యాదపూర్వకంగా కలిశారని చెప్పారు. ఎమర్జెన్సీతో పాటు పార్లమెంటు పనితీరు గురించి పలు అంశాలు చర్చించారన్నారు. కాగా.. ఎమర్జెన్సీ ప్రస్తావనపై కాంగ్రెస్ తరపున అసంతృప్తి తెలియజేస్తూ వేణుగోపాల్ స్పీకర్‌కు విడిగా లేఖ కూడా రాశారు. బుధవారం కొత్తగా ఎన్నికైన స్పీకర్ సభలో ప్రసంగిస్తూ.. రాజకీయ ప్రస్తావన చేయడం అసాధారణమని.. అర్ధ శతాబ్దం కింద జరిగిన అంశా న్ని స్పృశించడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని.. పార్లమెంటరీ సంప్రదాయాలను ఉల్లంఘించడంపై తమ పార్టీ ఆందోళన చెందుతోందని పేర్కొన్నారు.

# 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది?

హైదరాబాద్,

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎంతవరకు వచ్చింది? నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఎక్కడ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి, మొదటి ఏడాదిలో రెండు లక్షల పోస్టులు నింపుతామన్న మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో కేటీఆర్‌ను గురువారం గ్రూప్స్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కలిశారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమైనందున ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తమకు అండగా నిలడాలని కోరారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చిందని, వాటిని విస్మరిస్తున్నందున తమతోపాటు ప్రజల తరపున పోరాడాలని విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు తమ సమస్యపై నిరుద్యోగులు కేటీఆర్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీ లు ఇచ్చిందని చెప్పారు. వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఒక పద్ధతి ప్రకారం నియామకాలు చేపడతామని చెప్పిందని గుర్తుచేశారు. వివిధ నోటిఫికేషన్ల విడుదలపై జాబ్ క్యాలెండర్ పేరిట తెలుగు, ఇంగ్లిష్ దినపత్రికల్లో నాడు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చిందని తెలిపారు. నాటి అడ్వర్‌టైజ్‌మెంట్లను కేటీఆర్ మీడియాకు చూపించారు. గ్రూప్-1కు ఫిబ్రవరి 1, గ్రూప్-2, 3లకు ఏప్రిల్ -1, గ్రూప్-4కు జూన్ ఒకటిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించినట్టు కేటీఆర్ గుర్తుచేశారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఇంజినీర్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ప్రజారోగ్యశాఖ, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీలోని ఉద్యోగాల భర్తీకి మే 1న, అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్, వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టుల భర్తీకి జూన్ 1న, ట్రాన్స్‌కో, ఎక్సైజ్, పోలీస్ కానిస్టేబుళ్ల నోటిఫికేషన్ మా ర్చి 1, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్, డిగ్రీ కాలేజీ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల నోటిఫికేషన్‌ను ఏప్రిల్ 1న, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్, పంచాయతీ సెక్రటరీలు, మండలస్థాయి సాంకేతిక సిబ్బంది పోస్టుల భర్తీకి జూన్ 1న నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించిందని తెలిపారు.

# రామోజీరావుది భయమెరుగని జీవితం..

మొదటిపేజీ తరువాయి

రామోజీరావుది భయమెరుగని జీవితం..

అన్నారు చంద్రబాబు.. 40 ఏళ్లుగా నెంబర్1 లో ఈనాడు ఉందంటే ఎంతటి కార్యదీక్ష ఉందో అందరూ అర్థం చేసుకోవాలన్న ఆయన.. రాజధానికి రామోజీరావు సూచించిన పేరు ప్రపంచ మంతా మార్మోగింది.. తెలుగు భాష అంటే రామోజీరావుకు ఎనలేని అభిమానం, తెలుగు జాతి అంటే ఎనలేని ఆప్యాయత.. రామోజీరావు స్థాపించిన వ్యవస్థ ఆయన కుటుంబ సభ్యులదే కాదు, 10 కోట్ల మంది ప్రజలది అని అన్నారు.

అమరావతి, ఢిల్లీలో రామోజీ సైన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం%ౌ% అమరావతిలో రోడ్డుకు రామోజీ మార్గ్‌గా పేరు పెడతాం%ౌ% విశాఖలో రామోజీరావు చిత్రపురి నిర్మిస్తాం అని పేర్కొన్నారు. ఇక, విశాఖలో రామోజీరావు మొదటి అడిషన్ పెట్టారు%ౌ% ఈనాడు ప్రజాగళంగా ప్రజా చైతన్యం కోసం పనిచేస్తున్నది.. పత్రికా రంగంలో ఉండి రామోజీరావు ప్రజా సమస్యల కోసం పని చేసారు.

సినిమా రంగంలో, జర్నలిజంలో ఎందరినో తయారు చేసారు.. ఒక మెగా స్కేలులో ఆలోచించి జయప్రదం చేసే వ్యక్తి రామోజీరావు.. ఇతర రాష్ట్రాలలో తుఫానులు వచ్చినా ముందుండి సేవలు అందించారు.. ఏ పని చేసినా ప్రజాహితం కోసం పని చేసారు రామోజీరావు.. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తిగా ప్రజలు గుర్తు పెట్టుకుంటారు అని కొనియాడారు..

%ఎన్ని కష్టాలు వచ్చినా భయపడకుండా.. ధైర్యంగా ఎదుర్కొన్నారు అని గుర్తుచేశారు చంద్రబాబు. ఏ ఐఏఎస్ ను బదిలీ చేయమని, ఏ పనీ తనకు చేసి పెట్టమని ఏరోజు అడగని వ్యక్తి రామోజీరావు. పదవులు కోసం కాదు ప్రజా చైతన్యం కోసం పని చేసిన వ్యక్తి రామోజీరావు.. అప్పట్లో 9 నెలల్లో రామారావు అధికారంలోకి రావడంలో రామోజీరావు పాత్ర ఉంది.. రాజీ పడకుండా పోరాడి, సుప్రీంకోర్టు వరకూ వెళ్ళి తన పనులు నిజం అని నిరూపించుకున్న వ్యక్తి రామోజీరావు.. నలభై ఏళ్ళు నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి రామోజీరావు అని గుర్తుచేసుకున్నారు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు.

---

# విజన్ 2050 - తెలంగాణ సర్కార్ మాస్టర్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి

రాజీ పడకుండా కఠినంగా వ్యవహరిస్తున్నానని తెలిపారు. ఈ క్రమంలో అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను సర్వీసు నుంచి తొలగించడానికి కూడా వెనుకాడడం లేదని చెబుతూ కొన్ని ఉదంతాలను ఉదహరించారు. గత పదేళ్ల కాలంలో అనేక వ్యవస్థలు కూలిపోయాయని, వాటి పునర్నిర్మాణమే తొలి ప్రాధాన్యంగా తాను అడుగులు వేస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యవస్థల పునర్నిర్మాణంతో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం సమర్థత, నిబద్ధత, అంకితభావం కలిగిన అధికారులను జల్లెడ పట్టి వెతికానని చెప్పారు.

మొత్తం అధికారులను మూడు కేటగిరీలుగా వర్గీకరించానని, జనాన్ని పీడించుకు తినడమే పనిగా పెట్టుకుని బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడే అధికారులను సీకే?టగిరీలో చేర్చి, వారికి అవినీతికి ఆస్కారం లేని లూప్ లైన్ విభాగాల్లో బాధ్యతలను అప్పగించినట్టు చెప్పారు. మరికొందరు "ఇస్తే తీసుకుందాం" అనుకునే రకం అధికారులను బీకే?టగిరీలో చేర్చి అందుకు తగిన విభాగాల బాధ్యతలు అప్పగించినట్టు చెప్పారు. ఇక అంకిత భావంతో పని చేసే సమర్థులైన అధికారులకు కీలక విభాగాల బాధ్యతల్ని అప్పగించినట్టు వెల్లడించారు.

## రాజధాని మాస్టర్ ప్లాన్

హైదరాబాద్ నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా సరిహద్దులు నిర్ణయించి వాటి అభివృద్ధికి తగిన ప్రణాళికలతో ముందుకెళ్తానని సీఎం రేవంత్ చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి వైపు ఉన్న నగరమంతా అర్బన్ ప్రాంతంగా గుర్తించి, ఆదాయ వనరులు సమానంగా పంచుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ కమిషనరేట్లుగా మార్చనున్నట్టు తెలిపారు. పురపాలక వ్యవస్థ, పోలీస్ వ్యవస్థతో పాటు నగరానికి సంబంధించిన అన్ని విభాగాలను ఇంటిగ్రేట్ చేస్తూ పూర్తి సమన్వయంతో పనిచేసేలా వ్యవస్థల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్టు వెల్లడించారు.
మున్సిపల్ కార్పొరేషన్ బౌండరీకి తగ్గట్టే పోలీస్ కమిషనరేట్ సరిహద్దులు నిర్ణయిస్తూ.. ప్రతి స్థాయిలోనూ అధికారులు సమన్వయంతో పనిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే డిజాస్టర్ మేనేజ్మెంట్ పరిధిలోకి ట్రాఫిక్, డ్రైనేజీ సహా అత్యవసర సేవల విభాగాలను ఇంటిగ్రేట్ చేయనున్నట్టు వెల్లడించారు. అందుకే ఐజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు డిజాస్టర్ మేనేజ్మెంట్ బాధ్యతల్ని, ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి జీహెచ్ఎంసీ సహా నగరంలో కీలక విభాగాల బాధ్యతల్ని అప్పగించినట్టు చెప్పారు.
ఇకపై హైదరాబాద్, సికింద్రాబాద్ జంట మున్సిపల్ కార్పొరేషన్లు, పోలీస్ కమిషనరేట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. జంట నగరాల్లో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంతో ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా చూస్తామన్నారు. ఔటర్‌రింగ్ రోడ్డుకు రీజనల్ రింగ్ రోడ్డుకు మధ్య భాగాన్ని సెమీ అర్బన్ ప్రాంతంగా వర్గీకరించి, వివిధ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఎక్కడికక్కడ రేడియల్ రోడ్లను కూడా నిర్మించి కనెక్టివిటీ మరింత పెంచనున్నట్టు వెల్లడించారు.
రోడ్లకు అవసరమైన మట్టి సేకరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల సహజ ప్రవాహాలను గుర్తించి సుమారు 1,000 చెరువులు, సరస్సులు నిర్మించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. చెరువుల తవ్వకం ద్వారా వచ్చిన మట్టిని రోడ్ల నిర్మాణానికి ఉపయోగిస్తామని అన్నారు. న్యూఢిల్లీలో ల్యూటెన్స్ ఢిల్లీ (కోర్ క్యాపిటల్ ఏరియా)లో ఉన్న మాదిరిగా 7 రోడ్లు కలిసే జంక్షన్లను కూడా ట్రాఫిక్ సిగ్నల్ అవసరం లేకుండా నిర్మించాలన్నది తన ఆలోచనగా చెప్పారు. కొత్తగా విస్తరించే నగరం ప్రణాళికాబద్ధంగా ఉంటుందని అన్నారు. ఇందుకోసం ప్రపంచంలోని అత్యుత్తమ కన్సల్టెన్సీల సేవలను వినియోగించుకోనున్నట్టు చెప్పారు.

డ్రగ్స్‌తో యువతరం నిర్వీర్యం..
మాదక ద్రవ్యాల విషయంలో తాను కఠిన వైఖరి అవలంబించడానికి కారణం వాటి బారిన పడ్డ కుటుంబాల్లో చోటుచేసుకున్న విషాదాలేనని చెప్పారు. నక్సలిజం, ఉగ్రవాదం కంటే కూడా డ్రగ్స్ అత్యంత ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ తో దేశ భవిష్యత్తుగా ఉండాల్సిన యువతరం పూర్తిగా నిర్వీర్యమైపోతుందని అన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఉన్న పబ్స్ నుంచి మొదలుపెట్టి, రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టుల వరకు.. ప్రతిచోటా మాదకద్రవ్యాలపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.
ఇందుకోసం ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలాలను కొత్తగా తీసుకుంటున్నామని తెలిపారు. సహజంగా మత్తులో ఉన్నవారు నేరాలకు పాల్పడుతూ ఉంటారని, అలాంటిది గంజాయి మత్తులో ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని సూత్రీకరించారు. నేరాలకు మూల కారణమైన డ్రగ్స్ భరతం పడితే.. శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోకి వస్తాయని చెప్పారు. హైదరాబాద్ పాతబస్తీలో అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచే దుకాణాల కారణంగా గ్యాంగుల మధ్య ఘర్షణలు, కత్తిపోట్ల ఘటనలు ఎక్కువయ్యాయని, అందుకే వాటిని రాత్రి గం. 11.00కు మూయించేస్తున్నామని అన్నారు.

మహిళా సంఘాల చేతికి సోలార్ విద్యుత్తు
రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధి కమిటీలను రద్దు చేసి, వాటి నిర్వహణ బాధ్యతల్ని మహిళా సంఘాలకు అప్పగించినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే దుస్తుల కాంట్రాక్ట్ కూడా మహిళా సంఘాలకే అప్పగించానని, తద్వారా వారికి ఉపాధి, విద్యార్థులకు సమయానికి దుస్తులు అందాయని అన్నారు. గతంలో పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి ఏనాడైనా దుస్తులు అందాయా అని ప్రశ్నించారు. అలాగే సౌర విద్యుత్తు ప్రాజెక్టులను కూడా మహిళా సంఘాలకే అప్పగించాలని భావిస్తున్నట్టు చెప్పారు.తద్వారా వారికి ఉపాధి, ఆదాయంతో పాటు రాష్ట్ర అవసరాలకు తగిన విద్యుత్తు తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. విద్యుత్తు కొనుగోలు విషయంలో సౌర, పవన, థర్మల్, జల విద్యుత్తు అంటూ వేర్వేరు ధరలతో వేర్వేరుగా కొనుగోలు చేయకుండా.. అది ఎలాంటి విద్యుత్తైనా సగటున తక్కువ ధరకు అందించే సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పాతబస్తీలో వినియోగిస్తున్న విద్యుత్తులో 60 శాతం వరకే బిల్లులు వసూలవుతున్నాయని అన్నారు.
మిగతా 40 శాతం బిల్లులు కట్టకపోవడం, విద్యుత్ చౌర్యం వంటి కారణాలతో ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని అన్నారు. అందుకే అదానీ గ్రూపునకు పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్ పాతబస్తీని అప్పగించి, అక్కడ 75 శాతం వసూల్ చేసి ప్రభుత్వానికి ఇచ్చినా చాలని చెప్పినట్టు రేవంత్ రెడ్డి అన్నారు. అక్కడ విద్యుత్ చౌర్యం నిరోధించడంతో పాటు నగర సుందరీకరణకు ఉపయోగపడేలా భూగర్భ విద్యుత్తు తీగల ద్వారా విద్యుత్తు సరఫరా చేసే బాధ్యత ఆ సంస్థ తీసుకుంటుందని, నిర్వహణ ఖర్చులన్నీ భరించాల్సి ఉంటుందని వివరించారు.
కాంగ్రెస్ పనితీరులో తెలంగాణయే భేష్

తెలంగాణలో అసెంబ్లి ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరు ఏ కోణంలో చూసినా మెరుగ్గానే ఉందని చెప్పారు. దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని 4 సీట్లలో కాంగ్రెస్ ఓడిపోయిందని, కర్ణాటకలోని 28 సీట్లలో కాంగ్రెస్ గెలుచుకున్నది కేవలం 9 మాత్రమేనని అన్నారు. ఈ రాష్ట్రాల్లో పనితీరు పేలవంగా ఉంది తప్ప తెలంగాణలో కాదని అన్నారు. అసెంబ్లి ఎన్నికల్లో కంటే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పొందిన ఓట్ల శాతం ఎక్కువ అని సూత్రీకరించారు. అలాగే అసెంబ్లి ఎన్నికల్లో 64 సీట్లు గెలుచుకోగా, లోక్‌సభ ఎన్నికలను పరిశీలిస్తే.. 66 అసెంబ్లి సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం వచ్చిందని చెప్పారు. గెలుపొందిన సీట్ల సంఖ్య ప్రకారం చూసినా సరే.. 2019లో 3 సీట్లు గెలుచుకోగా, ఈసారి 8 సీట్లు గెలుచుకున్నామని చెప్పారు.
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్‌ను ఓడించాలన్న లక్ష్యంతో డబ్బులు పంచి మరీ బీజేపీకి ఓటు వేయించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే బీజేపీ 8 సీట్లలో గెలుపొందగలిగిందని అన్నారు. మెదక్ నియోజకవర్గం మినహా బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన ప్రతి నియోజకవర్గంలో బీజేపీ గెలిచిందని అన్నారు. బీఆర్ఎస్ డిపాజిట్లు సాధించిన చోట కాంగ్రెస్ పార్టీయే గెలిచిందని తెలిపారు.

పీసీసీ సారథిగా ముగిసిన పదవీకాలం
తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా తన పదవీకాలం జులై 7తో ముగుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడేళ్ల పదవీకాలంలో పార్టీకి విజయాలు అందించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మెరుగైన సంఖ్యలో లోక్‌సభ సీట్లు అందించానని అన్నారు. తన పదవీకాలం ముగిసేలోగా కొత్త అధ్యక్షుణ్ణి ఎంపిక చేయాలని అధిష్టానం పెద్దలతో చెప్పానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకుని అధిష్టానం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పీసీసీ చీఫ్ ఎంపికలో తన ప్రమేయం ఏదీ ఉండదని, అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఎవరికి బాధ్యతలు అప్పగించినా తాను సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. వీటితో పాటు అనేక రాజకీయ అంశాలపై కూడా రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు.

# ఖేడ్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి...!

**కంగ్టి, జూన్ 27, మన సాక్షి గోంతుక :-**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి,మనూర్,నగల్గిద్ద, నిజాంపేట్ ,సిర్గాపూర్ మండలాలకు చెందిన 101 మంది కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి అభినందనలు తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### " డబ్బులు తీసుకుంటే సహించేది లేదు "

ప్రభుత్వ పథకాలను లబ్ది పొందే లబ్ధిదారుల వద్ద అధికారులు, సిబ్బంది డబ్బులు తీసుకుంటే సహించేది లేదని, వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక క్యాంప్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ... అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఆఫీసుల్లో వందల సంఖ్యలో విద్యార్థుల కుల, ఆదాయ సర్టిఫికెట్లకు దరఖాస్తులు పెండింగ్ లో ఎందుకున్నాయని ప్రశ్నించారు. వెంటనే



ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి,మండలాల తహశీల్దార్లు,వివిధ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంలో కృషి చేస్తా

### బీజేవైఎం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లబోయిన రాజేష్ యాదవ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పార్టీ సంస్థాగత నిర్మాణంలో కృషి చేస్తా అని బీజేవైఎం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లబోయిన రాజేష్ యాదవ్ అన్నారు.భారతీయ జనతా యువమోర్చ జనగామ జిల్లా సంస్థగత నిర్మాణంలో భాగంగా బీజేవైఎం జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు జంగా రాజా వెంకట నర్సింహా రెడ్డి బుధవారం ప్రకటించారు.ఈ సందర్భంగా బీజేవైఎం జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎల్లబోయిన రాజేష్ యాదవ్ ను నియమించారు.ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకానికి బాధ్యతయుతంగా పని చేస్తానని తన పై నమ్మకంతో యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం ఇచ్చినటువంటి బిజెపి జిల్లా అధ్యక్షులు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఎల్.ఎన్ రెడ్డి కి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ కి యువమోర్చ జిల్లా అధ్యక్షులు జెఆర్.విఎన్ రెడ్డి కి నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటూ పార్టీ బలోపేతానికి నా వంతుగా కష్టపడి పనిచేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్ధ్యాలు మెరుగుపడాలి





### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అధికారులను ఆదేశించారు

**మన సాక్షి గొంతుక /మెదక్ ప్రతినిధి**

గురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.కలెక్టర్ చిల్పిచెడు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు.అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




బొక్కల బాలస్వామి గారి 16వ వర్ధంతి సందర్భంగా వారి భార్య బొక్కల అన్నపూర్ణ,కూతుర్లు కొడుకు ప్రసన్న ప్రణయ్ కుమార్ పావని లు జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఒక పూట ఆకలి తీర్చి 25 కిలోల బియ్యం,అరటి పండ్లు అందించి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

# బీజేపీ పార్టీ బలోపేతానికై కృషి చేయాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగ రాజవేంకట నర్సింహా రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

నూతనంగా ఎన్నికైన యువమోర్చా కార్యవర్గ బీజేపీ పార్టీ బలోపేతానికై కృషి చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగ రాజవేంకట నర్సింహా రెడ్డి అన్నారు.భారతీయ జనతా యువమోర్చ జనగామ జిల్లా నూతన కార్యవర్గం స్థానిక పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జంగ రాజవేంకట నర్సింహా రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి బాధ్యత పత్రాలను అందించారు.అదేవిధంగా స్థానికంగా పార్టీని బలోపేతం చేస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహనా కల్పించాలని అన్నారు.నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయాలని మరియు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు ప్రతిఒక్కటి అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికై పోరాటానికి సిద్ధం అవ్వాలి అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్ మరియు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఊల్లెంగుల రాజు,కీర్తి వెంకటేశ్వర్లు,సాయి దుర్గ మరియు నూతన కార్యవర్గం పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మనసాక్షి గొంతుకు /మెదక్ ప్రతినిధి**

జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం చిల్పిచేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్నితహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు చేతి కర్రలు అందజేత

### వృద్ధులకు చేయూత నందించిన కోడూరు శివకుమార్ గౌడ్

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో 150 మంది వృద్ధులకు చేతి కర్రలను ఇచ్చి వారి నడకకు చేయూతగా కోడూరు శివకుమార్ గౌడ్ నిలిచారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ వృద్ధాప్యంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులమైన మాకు చేతి కర్రలను ఇచ్చి వారికి సాయం అందించి నందుకు గాను శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్గ సిద్ధిరాములు, తాటికొండ నరసింహ చారి ,బడకోలు శ్రీనివాస్ రెడ్డి, భద్రయ్య ,శ్రీకాంత్ ,తేలు శ్రీనివాస్, అంబాల క్రాంతి కుమార్ ,పసుల కమలాకర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
4
శుక్రవారం 28 జూన్ 2024



## ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ములుగు:

ప్రసాద్ స్కీం లో భాగంగా మంజూరు ఐనా, ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామలోని, ప్రసాద్ స్కీం లో మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ నిర్మాణ పనులను, రాపప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10 ఎకరాల స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకా రాలతో కూడిన, సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ - 2, సెక్యూరిటీ క్యాబిన్ - 2, కాంపౌండ్ వాల్ %ు% అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రామప్ప సరస్సు ను సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరస్సు మత్తడి పరిశీలించి వరదల నేపథ్యం లో అధిక వరదలను ఎలా నియంత్రణ అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బండ్ వైండి%శీ%గ్, సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఇర్రిగేషన్ అధికారులను ఆదేశించారు. బండ్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక ఎం పి ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నీటిపారుదల శాఖ డి.ఈ. రవీందర్ రెడ్డి, టూరిజం శాఖ డి ఈ రామకృష్ణ, ఏ ఈ విజయ్, తహసిల్దార్ సదానందం, ఎం పి డి ఓ రాజు, ఎం పి ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా యువజన కాంగ్రెస్ ఉంటుంది

### జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి విజయవంతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




దేశ రాజధాని ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా,ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక అవకతవకలు చేస్తున్నారని,నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల కోసం లీక్ చేసినందుకు నిరసనగా బుధవారం దేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా భావిస్తూ 23 లక్షల విద్యార్థులకు అండగా యువజన కాంగ్రెస్ ఉంటుందని అన్నారు.జంతర్ మంతర్ లో మహా ధర్నా నిర్వహించి,అనంతరం పార్లమెంట్ ముట్టడిలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మరియు వివిధ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్,పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక ప్రభాకర్ యాదవ్,హరీష్ గౌడ్,హరికృష్ణ, యాకన్న,ప్రవీణ్ యాదవ్,అభిరాం నాయక్ ,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ

మన సాక్షి గొంతుక /మెదక్ ప్రతినిధి



గురువారం చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 7 న మాదిగల ఆత్మగౌరవ కవాతు జయప్రదం చేయండి

### పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షాద్ నగర్ నియోజకవర్గ సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ తాలూకా ఇంచార్జ్ రవికుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో.. ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం ఆవిర్భవించి వచ్చేనెల 7న 30 సంవత్సరాలు నిడుతున్నందునవచ్చేనెల 7న వరంగల్ జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహించడం జరుగుతుంది.. కావున రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మాదిగ ఉపకులాల ప్రజలందరూ ఈనెల 5వ తేదీ లోగా అన్ని గ్రామ మండల కేంద్రాలలో జెండా గద్దెలు నిర్మించి జెండా ఆవిష్కరణలు చేసి జులై 7 న చలో వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలను పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.. మూడు దశాబ్దాల దండోరా ఉద్యమ చరిత్రలో సమాజం కోసం పీడిత తాడిత అణగారిన వర్గాల కోసం అనేక సామాజిక మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన చరిత్ర కేవలం దండోరాకు మాత్రమే దక్కుతుంది.. జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని యువత తమ భుజాల మీద వేసుకొని జాతి లక్ష్యమైనటువంటి వర్గీకరణ చిట్ట చివరి దశలో ఉన్నందున ఐక్యమత్యంతో సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిస్తున్నాం..

ఈ కార్యక్రమంలో బుర్ర రామచంద్రయ్య మాదిగ పెంటనోళ్ళ రవి కుమార్ మాదిగ, చెన్నగల్ల అశోక్ మాదిగ,శ్రవణ్ మాదిగ, కొంగర లక్ష్మయ్య మాదిగ, మామిళ్ళపల్లి శ్రీనివాస్ మాదిగ, కల్లేపల్లే బాలు మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, భూషణ్ కుమార్ మాదిగ, కొంగర శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సియూ వైస్ చాన్సలర్ దిష్టి బొమ్మ దహనం

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విసిని తొలగించాలి
- నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా
-మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం
- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే చలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పిలుపు
- ఎస్.ఎఫ్.ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



నెహ్రూ పార్క్ చౌరస్తాలో విసి దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు

సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను,విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను ఎస్.స్.ఎఫ్.ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్య నిర్ణయంకు నిరసనగా విసి దిష్టి బొమ్మను ఎస్.ఎఫ్. ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ వద్ద దహనం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం మాట్లాడుతూ విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని,సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారన్నారు.ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్ధకంలో పడనున్నాయి.ఇదే విశ్వవిద్యాలయంలో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే.యూనివర్శిటీలో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీలో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి.ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసి అకాడమిక్ ప్రొఫెసర్ లాగా కాకుండా రాజకీయ నాయకుడిగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా ఆరు నెలలపాటు అప్రజాస్వామీకంగా,నిరంకుశంగా సస్పెన్షన్ విధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీలో బీసీలుగా నియమింపబడ్డ వారు ఆర్ఎస్ఎస్ వ్యక్తులుగా చలామణి అవుతున్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విసీని రీ కాల్ చేయాలని రాష్ట్రపతిని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొదల లవ కుమార్, మామిడాల రమేష్ ఆర్య మరియు విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సు..కారు ఢీ...

- ముగ్గురు చిన్నారులకు స్వల్ప గాయాలు
- తీవ్రంగా గాయపడిన కారులోని మరో ముగ్గురు
- ప్రమాద సమయంలో బస్సులో 30 మంది పిల్లలు
- పరకాల-హుజురాబాద్ హైవేపై ఘటన
- క్షతగాత్రులను ఎంజీఎం హాస్పిటల్ కు తరలింపు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/పరకాల:**

పరకాల ప్రధాన రహదారిపై కమలాపూర్ మండల కేంద్రంఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ ఎదురుగా మూలమలుపు వద్ద ఏకశిలా పాఠశాలకు చెందిన బస్సు కారు ఢీకొన్న ఘటనలో,కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులుతీవ్రంగా గాయపడగా,స్కూల్ బస్సులో ముగ్గురుచిన్నారులు స్వల్పంగా గాయపడ్డట్లు సమాచారం.ప్రమాదసమయంలో బస్సులో 30 మంది విద్యార్థులుఉన్నారు.గాయపడిన వారిని 108 సిబ్బంది ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలానికి పోలీసులుచేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉత్తర అమెరికాలో అతిఎత్తయిన మౌంట్ డెనాలి పర్వతాన్ని అధిరోహించిన "పడమటి అన్విత"



**ఘట్కేసర్ 27 జూన్ (మన సాక్షి గొంతుక)**

యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి ప్రాంతానికి చెందిన పడమటి మధుసూదన్ రెడ్డి, చంద్రకళ దంపతులకు అన్విత ఘట్కేసర్ మండలంలోని అంకుషాపూర్ లో పుట్టి పెరిగిన పడమటి అన్విత పర్వతారోహణలో తన ప్రతిభ ద్వారా విజయం సాధించి, గ్రామానికి, ఒక రాష్ట్రానికె కాకుండా , ఒక దేశానికే వన్నెతెచ్చిన, ఒక తెలంగాణ బిడ్డగా జన్మించడం మనం గర్వించదగ్గ విషయం. అన్విత ప్రపంచంలో అతి ఎత్తైన ఏడు పర్వతాలను అధిరోహించాలనె సంకల్పంతో, 2021లో మొదలైన మజిలీ, ఆఫ్రికాలోని సముద్రమట్టానికి 19,341 అడుగుల మౌంట్ కిలిమంజారో పర్వతాన్ని, అంటార్కిటిక లోని 16,050 అడుగుల మౌంట్ విన్సన్ మాసిఫ్ పర్వతాన్ని, అదేవిధంగా 29,028 అడుగుల ఎత్తైన శిఖరం, నేపాల్ లోని మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని, లడక్ లోని 28,251 ఎత్తుగల మౌంట్ గాడ్విన్ ఆస్టెన్ పర్వతాన్ని, నేపాల్ లోని 26,781 అడుగుల ఎత్తుగల మౌంట్ మానస్లు పర్వతాలతో పాటు, 5వ మజిలీగా ఇటీవల ఉత్తర అమెరికాలోని సముద్ర మట్టానికి 20,310 ఎత్తుగల మౌంట్ డెనాలి పర్వతాన్ని అధిరోహించి తిరిగి పుట్టిన ఊరికి వచ్చిన పడమటి అన్వితా న్ని, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తన మిత్ర బృందంతో కలిసి ఘనంగా సన్మానించిన తర్వాత, ఆయన మాట్లాడుతూ... ఇదే స్ఫూర్తిని ముందుకు కొనసాగించి తెలంగాణ మరియు భారతదేశ యువతకు మార్గ నిర్దేశకులాలుగా నిలిచి, నీ మజిలీని ముందుకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గట్టిగల్ల రవి, సామాజిక కార్యకర్త జీవన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ స్వప్న పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## ఎం.సి.హెచ్ హాస్పటల్ సెక్యూరిటీ స్వప్నను పరామర్శించిన సిఐటియు,సిపిఎం ప్రజాసంఘాల నేతలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్రాల్లోని చంపక్ హిల్స్ ఎంసీహెచ్ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న హాస్పటల్ సెక్యూరిటీ ఆడెపు స్వప్న పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు,సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత డిమాండ్ చేశారు.గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సెక్యూరిటీ స్వప్నను పరామర్శించారు.జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పటల్ నియమ నిబంధనల మేరకు సెక్యూరిటీగా పనిచేస్తున్న స్వప్నను కొబ్బరి బోండాలు హాస్పిటల్ లోనికి తీసుకపోవద్దు అన్నందుకు ఘర్షణ పడి మహిళా అని చూడకుండా కాళ్లతో తన్ని చేయి ప్యాక్చర్ అయ్యేలా వడి పెట్టి తీవ్రంగా గాయపరచడం అమానుషమని తీవ్రంగా ఖండించారు.హాస్పటల్ సిబ్బందిపై దాడి జరిగితే హాస్పటల్ సూపరిండెంట్ సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం సరైంది కాదన్నారు.హాస్పటల్లో సిబ్బందిపై అనేక విధాలుగా వేధింపులు,దాడులు జరుగుతున్నాయని హాస్పటల్ వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు.ఔట్ పోస్టు లేకపోవడం వలన ఇలాంటి దాడులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు.ఎంసిఎచ్ హాస్పిటల్,జిల్లా ఆసుపత్రిలలో ఔట్ పోస్టు ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గాయపడిన సెక్యూరిటీ స్వప్న కు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటనపై వైద్యాధికారులు స్పందించకపోతే సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్,ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత ఆకుల పెంటయ్య గారి స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ ప్రాంత కార్మిక ఉద్యమ నిర్మాత అమరజీవి ఆకుల పెంటయ్య గారి వర్ధంతి 12వ సభ జనగామ పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ మొదటి గేటు దగ్గర జరిగింది.ఈ సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని ఆకుల పెంటయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ ఆకుల పెంటయ్య జనగామ మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు అనేక సేవలు అందించాడు.హమాలీల హక్కుల కోసం శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని అలుపెరుగని పోరాటం చేసి హమాలి సంఘాన్ని స్థాపించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు ఆకుల పెంటయ్య అని కొనియాడారు.కాబట్టి ఆయన ఆశయాలను ఉనికిపుచ్చుకొని ఆయన ఆశయాలు నెరవేర్చడంలో యువత ముందువరుసలో ఉండాలని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగామ జిల్లాల్లో యువతకు ఉపాధి కోసం ఇండస్ట్రీ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలి అని అన్నారు.లేకపోతే రాబోయే రోజులలో యువతను చైతన్యపరిచి ఆకుల పెంటయ్య గారి స్ఫూర్తితో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు గడిచిన ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూడా రేషన్ కార్డు ఇస్తా అని చెప్పడమే తప్ప నేటి వరకు కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా ఆరు గ్యారంటీలు పేద వారికి అందేలా అమలు చేయాలన్నారు.లేనిచో జనగామ పట్టణంలో సర్వేలు నిర్వహించి ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,సుంచు విజయేందర్,బోడ నరేందర్,పొతుకునూరి ఉపేందర్,బెల్లంకొండ వెంకటేష్ ఎండి అజారుద్దీన్,భూక్య చందు నాయక్,సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి,పాము కృష్ణమూర్తి,ఆర్ నిత్య నాయక్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం,బాల్నె వెంకట మల్లయ్య,పల్లెర్ల లలిత,శాఖ కార్యదర్శి గడిశివ,కొండ వరలక్ష్మి,ఎండి గౌసియా,రాజు,దామెర అబ్రహం లింకన్,మల్లేష్,శీను,పూజారి ఎల్లయ్య,సిల్వేరి రాజయ్య,ప్రసాద్,ఆకుల పెంటయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త తరానికి అందలం సీనియర్లకూ ప్రాధాన్యం

## మొత్తంగా సామాజిక సమతౌల్యం!
## 17 మందికి తొలిసారి కేబినెట్‌లో చోటు
## యనమల, అయ్యన్నలకు దక్కని పదవులు

**అమరావతి**

పార్టీలోని కొత్త తరాన్ని అధికార అందలమెక్కించేలా చంద్రబాబు తన బృందాన్ని ఎంపిక చేసుకున్నారు. సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే కొత్త తరానికి కేబినెట్‌లో అధిక స్థానాలు కేటాయించారు. 17 మంది మొదటిసారి మంత్రి పదవులు అందుకోవడం విశేషం. గతంలో మంత్రులుగా పనిచేసినవారు కొత్త కేబినెట్‌లో ఏడుగురే. మంత్రుల్లో పది మంది తొలిసారి ఎన్నికైన వారు కావడం మరో విశేషం. వీరిలో పవన్ కల్యాణ్, వాసంశెట్టి సుభాష్, ఎం.రాంప్రసాద్‌రెడ్డి, టీజీ భరత్, సవిత, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ చట్ట సభలకు మొదటిసారి ఎన్నికయ్యారు. లోకేశ్, కందుల దుర్గేశ్, గుమ్మిడి సంధ్యారాణి గతంలో ఎమ్మెల్సీలుగా పనిచేశారు. ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలోకి అడుగు పెట్టడం మాత్రం ఇదే ప్రథమం. మరో 8 మంది మంత్రులు గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసినా అమాత్య పదవులు అందుకోవడం ఇదే మొదటిసారి. వీరిలో పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి రవి కుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేలుగా చేశారు గానీ.. మంత్రులు



కాలేదు. నాదెండ్ల మనోహర్ ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా పనిచేశారు. వీరంతా ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రులయ్యారు. ఇక కేబినెట్‌లో చోటు దక్కించుకున్న ఆనం రామనారాయణరెడ్డి, ఎన్‌ఎండీ ఫరూక్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, లోకేశ్ గతంలోనూ మంత్రులుగా పనిచేశారు. ముఖ్యంగా ఆనం, కొలుసు గతంలో కాంగ్రెస్ మంత్రివర్గాల్లో ఉన్నారు.

నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న పార్టీకి భావి నాయకత్వాన్ని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా కొత్త తరానికి టీడీపీ అధినేత అధిక ప్రాధాన్యం ఇచ్చారని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రయత్నంలో కొందరు సీనియర్లు అవకాశం కోల్పోయారు. కేశవ్, గొట్టిపాటి రవికి చోటు దక్కడంతో అదే సామాజిక వర్గంలో సీనియర్ బుచ్చయ్య చౌదరికి చోటు దక్కలేదు. శెట్టిబలిజ సామాజిక వర్గం నుంచి యువ నేత సుభాషకు చోటు దక్కడంతో సీనియర్ నేత పితాని సత్యనారాయణ అవకాశం కోల్పోయారు. యాదవ సామాజిక వర్గం నుంచి సుదీర్ఘ కాలంగా సీనియర్ నేత యనమల రామకృష్ణుడికి మంత్రివర్గంలో అవకాశం లభిస్తూ వస్తోంది. ఈసారి ఆ వర్గం నుంచి సత్య కుమార్, కొలుసు పార్థసారథికి చాన్సు రావడంతో యనమలకు చోటు దక్కలేదు. కొప్పుల వెలమ నుంచి కేంద్రంలో రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రంలో అచ్చెన్నాయుడికి అవకాశం ఇవ్వడంతో అదే వర్గానికి చెందిన మాజీ మంత్రి, సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడికి చాన్సు రాలేదు.

# కార్తీ సరసన అషికాకి ఛాన్స్




నాగార్జున 'నాసామిరంగ'తో తెలుగు ప్రేక్షకుల మనసుల్ని దోచేసింది కన్నడ కస్తూరి ఆషికా రంగనాథ్. అయితే.. అవకాశాలు మాత్రం ఈ ముద్దుగుమ్మకు అనుకున్న స్థాయిలో రాలేదనే చెప్పాలి. ప్రస్తుతానికి తెలుగులో చిరంజీవి 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తున్నదని సమాచారం. ఇదిలావుంటే.. ఇతర భాషల్లో అషికాకు అవకాశాలు బాగానే ఉన్నాయి. కన్నడలో రెండుమూడు సినిమాలు చేస్తున్న ఈ అందాలభామ.. తాజాగా తమిళంలో ఓ భారీ ఆఫర్‌ని దక్కించుకుంది. ఆ సినిమానే 'సర్దార్ 2'. కార్తీ కథానాయకుడిగా రూపొందిన 'సర్దార్' తమిళనాట భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'సర్దార్ 2'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు పీఎస్ మిత్రన్. ఇందులో హీరోయిన్‌గా నటించే ఛాన్స్‌ను కొట్టేసింది అషికా రంగనాథ్. అంతేకాక, సిద్దార్థ్ హీరోగా నటిస్తున్న 'మిస్ యు' సినిమాలో కూడా నటిస్తున్నది అషికా. ఇవి విజయాలు సాధిస్తే కోలీవుడ్‌లో ఈ అందాలభామకు మంచిరోజులొచ్చినట్టే.

# స్పీడ్‌గా స్వయంభూ షూటింగ్

నిఖిల్ 'కార్తికేయ 2', '18 పేజెస్', 'స్పై' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ ను అందుకున్నాడు. ప్రస్తుతం ఈయన భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో 'స్వయంభూ' అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ను భారీ బడ్జెట్ తో ఠాగూర్ మధు నిర్మిస్తున్నాడు. కొన్ని కారణాల వల్ల ఆలస్యంగా సాగుతున్న స్వయంభూ సినిమా షూటింగ్ ప్రస్తుతం మారేడుమిల్లి ప్రాంతంలో జరుగుతుంది. అటవీ ప్రాంతంకు సంబంధించిన షూటింగ్ ను నిర్వహిస్తున్నారు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. నిఖిల్ తో పాటు ఇతర చిత్ర యూనిట్ సభ్యులు ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారట. ఈ షెడ్యూల్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్ నిర్మాణం జరిగిందట. రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా కోసం ఎమ్ ప్రభాకరన్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమాలో నిఖిల్ కు జోడీగా సంయుక్త మీనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ




విభిన్నమైన కాన్సెప్ట్ తో ఈ సినిమాను దర్శకుడు భరత్ రూపొందిస్తున్నాడు. నిఖిల్ గత సినిమాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. నిఖిల్ ఈ సినిమాతో ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రావాలని భావించినప్పటికి కూడా షూటింగ్ ఆలస్యం అవుతున్న కారణంగా ఈ ఏడాది విడుదల సాధ్యమేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విడుదల విషయంలో త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# కల్కి

- నాగ్ అశ్విన్‌కు మరో సక్సెస్
- ప్రపంచ వ్యాప్తంగా హిట్ టాక్
- ప్రభాస్ నటన హైలెట్
- కమల్ హాసన్ విలనిజానికి ఫిదా
- బిగ్ బి అమితాబ్ నట విశ్వరూపం

**ప్రభాస్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న క్షణం వచ్చేసింది. కల్కి సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఈ సినిమాలో ఒకరు ఇద్దరు కాదు.. చాలామంది హీరోలను మనం చూడొచ్చు. ప్రభాస్ కెరీర్‌లో కల్కి 2898 ఏడీ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. ఏకంగా 600 కోట్లు బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇక ఇవాళ విడుదలైన కల్కిసినిమా ఎలా ఉంది? సినిమా హిట్ అయినట్లేనా.. అభిమానులు ఏమంటున్నారు? ఇక్కడ తెలుసుకుందాం.**




## కల్కి కథ ఏంటి?

ఇది భారతీయ పౌరాణిక నేపథ్యం , సైన్స్‌ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం. ఈ చిత్రాన్ని హాలీవుడ్ రేంజ్ లో నిర్మించారు. కాశీ, కాంప్లెక్స్, శంభాల అనే మూడు లోకాల చుట్టూ తిరిగే కథ ఇది. నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి సినిమా విషయానికొస్తే ఇందులో ప్రధానంగా మూడు రకాల నగరాలను చూపించారు. ఇందులో మొదటిది 'కాంప్లెక్స్'.. ఇక్కడ అన్ని రకాల వనరులు ఉంటాయి.. ఇక్కడే సుప్రీమ్ యాస్కిన్ (కమల్ హాసన్) ఉంటాడు. తన సైన్యంతో ప్రపంచాన్నే శాసిస్తుంటాడు. ఇక భూప్రపంచమంతా వనరులను కోల్పోయి, నిర్జీవమైన దశలో 'కాశీ' పట్టణాన్ని చూపించారు. ఇక మరో ప్రధానమైన నగరం 'శంబల'. ఇక్కడ సర్వమతాలకు చెందిన శరణార్థులు నివసిస్తూ ఉంటారు. తమని కాపాడేందుకు ఏదో ఒక రోజు ఓ మహా యోధుడు (కల్కి) వస్తాడని వీళ్లంతా నమ్మకంతో ఉంటారు. మరోవైపు కల్కి రాక కోసం మహాభారతం జరిగిన ద్వాపర యుగం నుంచీ అశ్వత్థామ (అమితాబ్ బచ్చన్) ఎదురుచూస్తూ ఉంటాడు.

మరోవైపు అన్నీ వనరులు ఉండే కాంప్లెక్స్‌లో సెటిల్ అయిపోవాలని భైరవ (ప్రభాస్) ప్రయత్నాలు చేస్తుంటాడు. సరిగ్గా అదే సమయంలో సుమతి (దీపిక పదుకొణె) కడుపులో కల్కి పుట్టబోతున్నాడని యాస్కిన్ తెలుసుకుంటాడు. దీంతో ఆమెను తన దగ్గరికి తీసుకురావాలని తన సైన్యాన్ని ఆదేశిస్తాడు. ఈ విషయంలో సాయం చేస్తే కాంప్లెక్స్‌లోకి అనుమతిస్తామని భైరవకి యాస్కిన్ మనుషులు మాట ఇస్తారు. దీంతో ఎలాగైనా ఆ సుమతిని తీసుకురావాలని భైరవ అనుకుంటాడు. అయితే కల్కిని కడుపున మోస్తున్న సుమతిపై ఈగ కూడా వాలకుండా రక్షిస్తానని అశ్వత్థామ మాటిస్తాడు. దీంతో భైరవ అశ్వత్థామ మధ్య భీకర యుద్ధం జరుగతుంది. మరి ఈ వీళ్లిద్దరిలో ఎవరు గెలిచారు? భైరవ అసలు క్యారెక్టర్ ఏంటి? అసలు కల్కి ఎవరు? అ ప్రశ్నలన్నింటికి సమాధానం తెలుసుకోవాలంటే.. తప్పకుండా కల్కి సినిమా తెలుసుకోవాల్సిందే.

## ఎవరు ఎలా నటించారు?


ఈ సినిమాలో బిగ్ బీ, కమల్ హాసన్ నటన అందర్నీ ఆకట్టుకుంది. అశ్వత్థామగా అమితాబ్ నటను అమోఘం. ఇక ప్రతినాయకుడి పాత్రలో కమల్ హాసన్ కూడా తనదైన శైలిలో మెప్పించారు. ఇక ప్రభాస్‌ను పెంచే తండ్రి క్యారెక్టర్‌లో దుల్కర్ సల్మాన్ యాక్షన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విజయ్ దేవరకొండ.. అర్జునుడి పాత్రలో కనిపిస్తాడు. ఇక దీపిక పదుకొణె తన క్యారెక్టర్‌కు



న్యాయం చేసింది. తన కడుపులో బిడ్డను మోసే కన్నతల్లిగా.. దీపికా బాగా నటించింది.

## భారీ తారాగణంతో..

కల్కి మూవీలో ప్రభాస్ నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో మరికొందరు స్టార్ హీరోలు, నటులు నటించడం.. పెద్ద ప్లస్ పాయింట్ అయింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజ నటులు..తమదైన శైలిలో నటించారు. బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టే స్టామినా ఉన్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. సింపుల్‌గా చెప్పాలంటే ఇదీ 'కల్కి 2898 ఏడీ' సినిమా సత్తా. భారతీయ చలన చిత్ర చరిత్రలోనే తొలిసారిగా బలమైన క్యాస్టింగ్, టెక్నాలజీ, వీఎఫ్‌ఎక్స్, అంతర్జాతీయ ప్రమాణాలతో కల్కి మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మైథాలజీని సైన్స్ ఫిక్షన్‌తో ముడిపెడుతూ ప్రేక్షుకలకి సరికొత్త అనుభూతిని అందించారు... డైరెక్టర్ నాగ్ అశ్విన్. అయితే ఆయన ఎంతో కష్టపడి చేసిన ఈ భారీ ప్రయత్నమం చివరకు సక్సెస్ ను అందించింది. ఇంత పెద్ద సినిమా అయినా.. ఆ రేంజ్‌లో ఎక్కడా పెద్దగా ప్రమోషన్లు, ఈవెంట్లు నిర్వహించకపోవడంతో.. ఈ మధ్య కాలంలో ఏ సినిమాకి రానంత బజ్, హైప్.. కల్కి చుట్టూ కంటిన్యూ అయ్యింది. 'వైజయంతీ మూవీస్' ద్వారా అశ్వినీదత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మొత్తం మీద కల్కి ఓ అద్భుత సినిమా. ఈ కాలం యూత్‌ను ఆకట్టుకునే అమేజింగ్ మూవీ. చిన్నపిల్లలతో కలిసి కుటుంబం మొత్తం చూడగలిగే చిత్రం. ఎక్కడ వల్గరిటీ లేకుండా నిర్మించిన నాగ్ అశ్విన్‌కు హ్యాట్సాఫ్.



# శాన్వి కిల్లింగ్ లుక్స్

ఒకటి రెండు సినిమాలతో సరిపెట్టుకుని ఇండస్ట్రీకి దూరమయ్యారు. అందులో శాన్వి శ్రీవత్సవ ఒకరు. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే.. కానీ లవ్లీ మూవీ హీరోయిన్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. అంతగా అడియన్స్ మదిలో నిలిచిపోయింది ఈ బ్యూటీ. 2012లో ఆదిసాయి కుమార్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం లవ్లీ. ఈ సినిమా కమర్షియల్ గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడమే కాకుండా.. మ్యూజిక్ పరంగా మంచి క్రేజ్ అందుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో అందమైన ముద్దుగుమ్మలు ఎంతో మంది సందడి చేశారు. తొలి సినిమాతోనే తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడమే కాదు.. అంతకు మించిన ఫాలియింగ్ సంపాదించుకున్నారు. అయితే ఆ తర్వాత ఒకటి రెండు సినిమాలతో సరిపెట్టుకుని ఇండస్ట్రీకి దూరమయ్యారు. అందులో శాన్వి శ్రీవత్సవ ఒకరు. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే.. కానీ లవ్లీ మూవీ హీరోయిన్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. అంతగా అడియన్స్ మదిలో నిలిచిపోయింది ఈ బ్యూటీ. 2012లో ఆదిసాయి కుమార్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం లవ్లీ. ఈ సినిమా కమర్షియల్ గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడమే కాకుండా.. మ్యూజిక్ పరంగా మంచి క్రేజ్ అందుకుంది. ఇక ఈ సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన శాన్వి తన నటనకు మంచి మార్కులే దక్కించుకుంది. ఈ సినిమా తర్వాత ఒకటి రెండు చిత్రాల్లో నటించి మెప్పించింది.అయితే ఆమె నటించిన సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దీంతో తెలుగులో శాన్వికి ఆఫర్స్ కూడా తగ్గిపోయాయి. కానీ కన్నడలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. ఓవైపు మూవీస్ చేస్తూనే కమర్షియల్ యాడ్స్ సైతం చేసింది. ఇండస్ట్రీలో సైలెంట్ అయిన ఈ బ్యూటీ... నెట్టింట మాత్రం ఫుల్ హల్చల్ చేస్తుంది. లేటేస్ట్ గ్లామరస్ ఫోటోస్ షేర్ చేస్తూ ఫాలోవర్లను పెంచుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన గ్లామర్ పిక్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. అయితే డిఫరెంట్ లుక్‌లో చాలా కాలం తర్వాత శాన్విని చూసిన ఫ్యాన్స్ షాకవుతున్నారు. లవ్లీ బ్యూటీ ఇంతగా మారిపోయిందా ?.. అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆకస్మాత్తుగా నెట్టింట గ్లామర్ పిక్స్ షేర్ చేయడంతో.. సెకండ్ ఇన్నింగ్స్ షూరు చేసేందుకని అంటున్నారు నెటిజన్స్. అయితే గ్లామర్ కాకుండా.. ఇటు ట్రెడిషనల్ లుక్ పిక్స్ సైతం షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది శాన్వి. ఈ అమ్మడు ఉత్తర ప్రదేశ్ లోని వారాణసి ప్రాంతానికి చెందిన అమ్మాయి. ఎంబీఏ కంప్లీట్ చేసిన బ్యూటీ నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. మరీ ఇప్పుడు నెట్టింట జోరు పెంచిన శాన్వికి తెలుగులో ఆఫర్స్ వస్తాయేమో చూడాలి.